प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేది : 13/06/2024**

**రామానగరం పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్,కర్ణాటక , పై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు.**

పట్టణ సహకార బ్యాంకులు పాటించవలసిన బహిర్గత పరిమితులు మరియు చట్టబద్ధ మరియు ఇతర నిబంధనలను పాటించనందులకు గాను రామానగరం పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్,కర్ణాటకపై, భారతీయ రిజర్వ్ బ్యాంకు తమ ఉత్తర్వు తేదీ జూన్ 11 ,2024 ద్వారా రు.75,000/-(అక్షరాల డెబ్బది అయిదు వేల రూపాయలు)ఆర్థిక జరిమానా విధించడమైనది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47A(1)(c),{సెక్షన్ 46(4)(i )మరియు సెక్షన్ 56 తో కలిపి చదువుకొనేది}ల ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా ఈ జరిమానా విధించడమైనది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు ఈ బ్యాంకు యొక్క 2024 మార్చి ,31 వ తేదీ నాటి ఆర్థిక పరిస్థితి పై చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు.ఆ నివేదిక లోని తనిఖీ అంశాల ఆధారంగా, పై అంశాలపై జారీ చేసిన ఆదేశాలను పాటించనందుకు,తత్సం బంధిత ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించి,ఈ బ్యాంకు పై ఎందుకు ఆర్థిక జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసినదిగా నోటీసు జారీచేయడమైనది. బ్యాంకు వారు సమర్పించిన వివరణ, మరియు మౌఖిక విచారణలో తెలియచెప్పిన అంశాలను పరిశీలించిన మీదట, తనిఖీ లోని అంశాలయిన

అంతర బ్యాంకుల ప్రూడెన్షియల్ బహిర్గత పరిమితులు మరియు కౌంటర్ పార్టీ బహిర్గత పరిమితుల ఉల్లంఘన యాదార్థతను గుర్తించి, ఈ ఆర్థిక జరిమానా విధింపు చేపట్టడమైనది.

చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదేవీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు. ఈ ఆర్థిక జరిమానా విధింపు, భారతీయ రిజర్వు బ్యాంకు ముందు ముందు తీసుకోబోయే చర్యలకు ఆటంకము కాబోదు

**(పునీత్ పంచోలీ)**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రిక ప్రకటన: 2024 -25/494**